## టీజీఓ ఆధ్వర్యంలో...
## మహిళా దినోత్సవం గ్రాండ్ సక్సెస్

- మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి



3

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 09 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# నారీ శక్తికి వందనం

- శ్రీ బాలాజీ ఎస్టేట్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

శ్రమ తత్వంతో పని చేస్తున్న నారీ శక్తికి వందనమని శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. శనివారం శ్రీ బాలాజీ ఎస్టేట్ కార్యాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ... నేటి సమాజంలో ఆడవారు తమ కుటుంబ చక్కదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో నిజమైన వాస్తు శిల్పి స్త్రీ అని ఆకాంక్షించారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, అసలు సృష్టి లేదన్నారు. తల్లిగా, భార్యగా సోదరిగా, కూతురిగా జీవితంలో ప్రతి దశలో మగవారిని నడిపించేది మహిళా శక్తినేనని మిగతా 2లో..




## రాజీ మార్గమే రాజ మార్గం..

- రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్
- జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్

4



## పోటీతత్వంతోనే చిన్నారుల్లో ప్రతిభను గుర్తిస్తాం...

6





## ఖమ్మంలో గాజులు, చైన్ మేళా సక్సెస్...

- మలబార్ గోల్డ్, డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రదర్శన

2

## క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఎంపీ రవిచంద్ర

6



## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు:ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య,దిండిగాల రాజేందర్, జెన్నాయికోడే జగన్మోహన్ లతో కలిసి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన అరుణక్క, రాజ్యలక్ష్మిలను శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బషీర్ మాతృమూర్తికి నివాళి అర్పించిన జర్నలిస్టులు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఈనాడు చీఫ్ ఫోటో గ్రాఫర్ బషీర్ మాతృమూర్తి ఆషాబీ అకాలమరణం పట్ల ఖమ్మం జర్నలిస్టులు సంతాపం తెలిపారు. ఖమ్మం రహ్మత్ నగర్ లో నివాసం ఉంటున్న బషీర్ ఇంటికి వెళ్లి సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో జర్నలిస్టులు సయ్యద్ ఖదీర్ , చిర్రా రవి , దువ్వా సాగర్ , కూరాకుల గోపి, యాకేష్ , కొత్త పల్లి శ్రీనివాస్ రెడ్డి , హెచ్ఎంటీవీ మానుకొండ రవి కిరణ్, ఆవుల శ్రీనివాస్ , కూరాకుల గోపి, వేగినాటి మాధవ్, కొమెర వెంకటేశ్వర్లు, జాని పాషా , జనం సాక్షి సుభాన్ , స్వేఛ్ఛా సాగర్ , కేవి , గరిడేపల్లి వెంకటేశ్వర్లు , రామచంద్ర మూర్తి, మధు శ్రీ, యాకూబ్ పాషా, హర్షద్, మధు శ్రీ పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత్రికేయురాలు మధు శ్రీ ని జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.

## మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేతకు ఘన సన్మానం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ప్రాంగణ అధికారిని వేల్పుల విజేత మేడమ్ ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్గా మహిళా ప్రాంగణ అధికారిణ్ని గా నిరుద్యోగులకు అటు మహిళలకు అనేక శిక్షణ కార్యక్రమాలు ఉద్యోగాలు కల్పించడంలో వారి యొక్క కృషి చాలా గొప్పదని వారు ఈ సందర్భంగా తెలియ జేసినారు వారికి సన్మానం చేసి అందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల సత్యం యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు యువజన సంఘం రాష్ట్ర నేతలు గుడిసె సాల్మన్ బాబు రాజీవ్ కై తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తికి వందనం






(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. స్త్రీ మూర్తికి భూదేవికి ఉన్నంత ఓర్పు ఉంటుందన్నారు. ప్రతి మగవారి విజయం వెనక స్త్రీ శక్తి ఉందని ఆకాంక్షించారు. నేటి సమాజంలో ఉద్యోగంలో, ఉపాధిలో,వాణిజ్య కార్యకలాపాల్లో మగవారిని వెనక్కి నెట్టి ముందుకు దూసుకెళ్తున్నారని తెలిపారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం,చదవునిద్దాం, బ్రతుకునిద్దాం అని నినందించారు. ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, ఆఫీసు ఇంచార్జ్ పోగుల రవి కుమార్,మార్కెటింగ్ డైరెక్టర్ల కుటుంబ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో గాజులు, చైన్ మేళా సక్సెస్...

- మలబార్ గోల్డ్, డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రదర్శన

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ప్రముఖ అంతర్జాతీయ ఆభరణాల వ్యాపార సంస్థ అయిన మలబార్ గోల్డ్, డైమండ్స్, మార్చి 8 నుండి 17వ తేదీ వరకు ఖమ్మం షోరూములో "గాజులు మరియు చైన్ మేళా"ను నిర్వహిస్తోంది. ఆభరణాల ప్రియులకు ప్రపంచ స్థాయి ఆభరణాల షాపింగ్ అనుభూతిని ఆస్వాదించేలా, కేవలం 4.9శాతం నుండి సహేతుకమైన వేల్యూ ఎడిషన్ తో హెచ్ యూ ఐడీ హాల్మార్క్ చేయబడిన అద్భుతమైన చైన్లు మరియు గాజులు విస్తృత శ్రేణిలో మీకు అందుబాటులో ఉంటాయి. టైమ్స్ క్లాసిక్స్ నుండి సమకాలీన డిజైన్ల వరకు, సున్నితమైన మరియు సొగసైన గొలుసులు, ముఖ్యంగా రోజువారీ ధరించే చైన్లు మరియు గాజులు ఈ మేళాలో ప్రదర్శించబడతాయి. ప్రతి ఆభరణం పరిపూర్ణంగా రూపొందించబడి, మలబార్ యొక్క అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆభరణాల ధరల విషయంలో పారదర్శకత మరియు సహేతుకత పాటించడంలో మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రసిద్ధి చెందింది. ఫైయిర్ ప్రైస్ ప్రామిస్లో భాగంగా, కస్టమర్లు తమకు ఇష్టమైన ఆభరణాలను సహేతుకమైన తరుగు ఛార్జీలతో కొనుగోలు చేయవచ్చని మలబార్ భరోసా ఇస్తుంది. వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ స్కీమ్ను ప్రవేశ పెట్టడం ద్వారా దేశంలోని





అన్ని షోరూముల్లో బంగారానికి ఏకరీతి ధరను నిర్ధారిస్తుంది. తమ వినియోగదారులకు బ్రాండ్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తూ, మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ 11 వాగ్దానాలను అందిస్తోంది. రాయి బరువు, నికర బరువు మరియు ఆభరణాల తయారీ ఛార్జీని సూచించే పారదర్శక ధరల పట్టిక, ప్రతి ఆభరణానికి ఉంటుంది, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ హామీ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు మీ బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ అందించడం, 100 శాతం హెచ్ యూఐడీ దృఢీకరణతో బంగారంబీ ఐజీఐ మరియు జీఐఏ ధృవీకరించిన వజ్రాలు, అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ 28 పాయింట్ల తనిఖీ, బైబ్యాక్ హామీ, ఆభరణాలకు ఉచిత బీమా, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ, మరియు న్యాయమైన కార్మిక విధానాలు పాటించడం మొదలైనవి ఈ వాగ్దానాలలో భాగంగా ఉన్నాయి, విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్, డైమండ్స్, 13 దేశాల్లో 375కి పైగా షోరూములతో, 14 హెూల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగియుంది. ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలబడటమే కాకుండా, డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం స్టోర్ హెడ్ విష్ణు, స్టోర్ మేనేజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన శ్రీస్వామి సుగుణానంద గాయత్రి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ అగస్త్య పీఠం స్థాపకులు శ్రీస్వామి సుగుణానంద గాయత్రి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని బహూకరించారు.ఎన్టీఆర్ జిల్లా వీరుళ్లపాడు మండలం నరసింహారావు పాలెంలో నెలకొల్పబడిన శ్రీ అగస్త్య పీఠం స్థాపకులు, నిర్వాహకులు శ్రీస్వామి సుగుణానంద గాయత్రి శనివారం ఉదయం ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పీఠం చిత్రపటాన్ని బహుకరించి, ఆశీర్వచనాలు పలికారు.



# టీజీఓ ఆధ్వర్యంలో... మహిళా దినోత్సవం గ్రాండ్ సక్సెస్

- **మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్









తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలు జి ఉషశ్రీ, కార్యదర్శి పి సుధారాణి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగ సంఘాలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని గెజిటెడ్ విభాగంలో మహిళ విభాగం ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి విజయ వంతం చేసినందుకు మహిళా విభాగ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనేక క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా పాల్గొని ఉత్సాహంగా ఆటలు ఆడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి శ్రీజ అడిషనల్ కలెక్టర్ ఖమ్మం జిల్లా పాల్గొన్నారు మహిళా మణులలో ఉత్తేజం నింపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ మహిళా గెజిటెడ్ అధికారుల ను ప్రత్యేకంగా అభినందించారు. ఖమ్మం జిల్లా పరిపాలన నిర్వహణలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉందని రాష్ట్రంలోని అతిపెద్ద జిల్లాలోని రెండవ జిల్లాగా ఖమ్మం జిల్లా మహిళలు పరిపాలనలో తమదైన పాత్రతో ముందుకు పోతున్నారని అభినందించారు వారు నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ కూడా ఉద్యోగ బాధ్యతలలో కూడా ముందున్నారని రాబోయే తరాలకు మహిళా అధికారులు మార్గ దర్శకులుగా ఉండి వారిని ముందుకు నడిపించాలని రాబోయే తరానికి నేటి మహిళలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తున్నారని మహిళలు వెనకడుగు వేయవద్దని తమ పని చేస్తున్న కార్యాలయాలలో కూడా ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు నేటి మహిళ యువత చాలా చిన్న వయసులోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని వారిని అభినందించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ అభినందించారు. 22 విభాగాలలో నిర్వహించిన క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహు మతులను విజేతలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ రమేష్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ మహిళా కార్యదర్శి పి సుధారాణి జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాబు రత్నాకర్, జి రమేష్, వెటర్నరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ బాబు జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, శ్రీనివాస రావు, కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, కార్యదర్శి మహేష్, ప్రసాద్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, కార్యదర్శి పుల్లయ్య, యూటీఎఫ్ రంజాన్, దేవరకొండ సైదులు, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి, పి ఆర్ టి యు అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి వీరస్వామి, జహీరుద్దీన్, డాక్టర్ సైదు లు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, మోహన్, కృష్ణార్జున రావు, బాలాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణశ్రీ, అరుణకుమారి, వై మంజుల, నాగేంద్ర కుమారి, శారద, డాక్టర్ సుజాత, హిమ సమీరా, ప్రమీల, వాసవి రాణి, రాజ్యలక్ష్మి , శైలజ, లావణ్య, లలిత, అరుణ, రమాదేవి, విజయ్ కుమారి, షాహినా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు. నాలుగో తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాంపాటి వెంకటరమణ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య టీఎన్జీవో నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆధ్వర్యంలో కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# మగువే జగమంతా....

- **మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**
- **కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు**
- **వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని, ఇంటా... బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# నీ కష్టంలో మేముంటాం

- **టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**
- **జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని అభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సాయిబాబాకు ఎంపీ వద్దిరాజు పరామర్శ



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ శేరిలింగంపల్లి మండల నాయకుడు,ఖాజాగూడ మాజీ కార్పోరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాతృమూర్తి అరవింద భాయి ఈనెల 5వతేదీన మృతి చెందారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితుడు రౌతు కనకయ్యతో కలిసి శనివారం సాయంత్రం ఖాజాగూడలోని అరవింద భాయి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారు అరవింద భాయి కుమార్తె మంజుల,కుమారులు రాజు, సాయిబాబాలను పరామర్శించి తీవ్ర సంతాపం ప్రకటించారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: డాక్టర్ చల్లమల



వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ చల్లమల హైమావతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డా క్టర్ చల్లమల హైమావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని నేటి సమాజంలో మహిళలకు చదువు, ఉద్యోగం చాలా అవసరమని మహిళలు మగవారితో సమానంగా అన్ని పనులు చేస్తున్నారని రైళ్ళు నడపడంతో పాటు అంతరిక్షాన్ని సైతం తాకుతున్నారని అన్నారు మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి పద్మావతి మాట్లాడుతూ . మహిళలకు చట్టాలపైన అవగాహన ఉండాల న్నారు. ధైర్య సాహసాలతో ఎలాంటి కఠిన పరిస్థితులనైన ఎదుర్కోవాలని అన్నారు.ఖమ్మం ఆఫీసులో పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ కి గతంలో ఆమె చేసిన సామజిక సేవలను గుర్తించి మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సెక్రటరీగా నియమి ంచి ఐడి కార్డు అందచేసారు. ఈ సందర్భంగా పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అంటూ సేవనే జీవితంగా మలచుకొని మహిళా సంఘాలలో పనిచే స్తున్న తనను ఆశీర్వాదించాలని కోరారు. మహిళా సమస్యల పరిష్కారం లో సింహా భాగంలో ఉంటానని అన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి...

- **తమ్మినేని కమలమ్మ**
- **శతాధిక వృద్ధురాలు దుంపల రోషమ్మకు ఘన సన్మానం**



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా సీనియర్ నాయకురాలు తమ్మినేని కమలమ్మ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శతాధిక వృద్ధురాలు దుంపల రోషమ్మకు శనివారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా తమ్మినేని కమలమ్మ మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని, రాజకీయాల్లో, వ్యాపారాల్లో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. యువతులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పెండ్యాల సుమతి, నాయకురాళ్లు టేకుమట్ల సీతమ్మ,దుంపల గ్రేస్ మణి, పోతురాజు సావిత్రి, కల్పల ఉష,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

- **రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...**
- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్**
- **జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్**

ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్



ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకో వాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10 వేల 500 కేసులు పరిష్కరించినట్లు, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ



లోక్ అదాలత్ లో 12 వేల కేసులు పరిష్కారానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు, భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లాలోని కోర్టుల్లో 9 లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణంతో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులకు సంబంధించి ప్రమాదంలో భర్త మరణించిన వసంత కు 14 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, ఉషారాణి-శివ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలోమొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. ఉమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియే షన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూ ర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ ఒకే తాను ముక్కలు..

- **ఎంపీ వద్దిరాజు ఫైర్**
- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తప్పుపట్టిన రవిచంద్ర**
- **ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**
- **తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించారని వద్దిరాజు విమర్శ**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షాల్ని నెరవేర్చడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. కేంద్రంలోని బిజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఈ రెండు పార్టీలు పరస్పర సహకరంతో జోడెద్దుల బండి మాదిరిగా కలిసి ముందుకు సాగుతున్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యతన జరిగిన సమావేశానికి తమ పార్టీ ఏంపీలు డుమ్మా కొట్టారనడం ఏ మాత్రం సరికాదని, పిలిచినా, పిల్వకున్నా తాము హాజరు కాదల్చుకోలేదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, రైతు, విద్యార్థి, యువజన,మహిళా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎంపీ వద్దిరాజు ఎండగట్టారు. కాంగ్రెస్ అలవికాని 432 హామీలిచ్చి అధికారంలోకి వచ్చి, వాటిని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెంది “డైవర్షన్ పాలిటిక్స్”చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.అందులో భాగంగానే ఎంపీల సమావేశం అంటూ హడావుడి చేసిందని, కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు పెట్టకుండా నెల రోజుల తర్వాత పెట్టడంతోనే కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలకు అర్థమయ్యిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 38 సార్లు,ఉప ముఖ్యమంత్రి విక్రమార్క, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ నిధులు తేలేక ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రధాన ప్రతిపక్షంపై అనవసరమైన విమర్శలకు దిగుతుండడం శోచనీయమన్నారు. రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదాతో పాటు నిధులు, సమక్క-సారక్క జాతరకు జాతీయ పండుగ గుర్తింపు తీసుకు రావడంపై కాంగ్రెస్, బీజేపీలు ,ఆ పార్టీకి చెందిన 16మంది ఏంపీలకు ఏ మాత్రం పట్టింపు లేకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చడానికే తమ పార్టీ పుట్టిందన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావల్సిన నిధుల, న్యాయమైన వాటా, హక్కుల సాధనకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన నలుగురం తెలంగాణ రాష్ట్రం, ప్రజల హక్కుల సాధనకు పార్లమెంట్ లోపల, బయట రాజీ లేని పోరాటం చేస్తున్నామని, చేస్తూనే ఉంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించాలి

- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య
- మహిళా రైతులు ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

**వైరా టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**





ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య అన్నారు. శనివారం వైరా ఠాగూర్ కాలేజీ లో రైతు మహిళా నాయకురాలు,మాజీ ఎంపిపి బొంతు సమత అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా మహిళా రైతు సదస్సు లో ముఖ్య అతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో అనేక మార్పులు జరుగుతున్నాయి అని అన్నారు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనసరించకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని, వాతావరణ మార్పులు కు అనుగుణంగా పంటలు సాగు చేయాల్సి అవసరం ఉందని అన్నారు.సన్న చిన్న కారు రైతులు, కౌలు రైతుల సాగు లో కుటుంబ సభ్యులు శ్రమ ఎక్కువగా ఉంటుంది అని అన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను సాగుకు దురుము చేస్తున్నాయి అన్నారు, కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయింపులు తగ్గించి కోత పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని, దేశం లో 2014 నుంచి 2022 వరకు 1 లక్ష నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు, ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో రోజు రోజుకు ముగ్గురు, నాలుగురు రైతులు ఆత్మహత్యలు వార్తలు వస్తున్నాయి అని అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు కు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతు ఉద్యమం లో మహిళా రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. వంద సంవత్సరాల క్రితమే క్లారా జెట్కన్, రోసా లగ్జెంబర్గ్ శ్రామిక మహిళా హక్కుల కోసం పోరాట ఫలితంగా శ్రామిక మహిళా చట్టాలు రూపోందాయి అని అన్నారు. శ్రామిక మహిళా దినోత్సవం ను పోరాట దినోత్సవం గా కాకుండా సాధారణ ఉత్సవాలు స్థాయికి పెట్టుబడిదారులు, పాలక వర్గం తీసుకుని వచ్చింది అన్నారు. ప్రపంచంలో అని ముఖ్యమైన పోరాటాల్లో మహిళాల భాగస్వామ్యం లేకుండా విజయవంతం కాలేదని, రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం రైతు ఉద్యమం లో మహిళా పాత్ర ఉండాలని అన్నారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షులు మాదినేని రమేష్ మహిళా రైతు సమన్వయ కమిటీ నాయకులు శీలం పకిరమ్మ, గుడ్డూరు ఉమ, నర్వనేని పద్మావతి, చింత నిప్పు సులోచన, గాలి అరుణ, మాజీ సర్పంచ్ దొడ్డపనేని జ్యోతి, మాజీ ఎంపిటిసి కిలారు లక్ష్మి, చింత నిప్పు ఉషా, రాధా, జయ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, చింత నిప్పు చలపతిరావు, కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్లపనేని కృష్ణార్జున్ రావు, మల్లెంపాటి రామారావు యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, మాడపాటి రాజేష్, కామినేని రవి, కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఉబ్బలపల్లి నిరోషా





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వేదికగా సమర్తనం ట్రస్ట్ మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోష పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరోష మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని నేటి సమాజంలో మహిళలకు చదువు, ఉద్యోగం చాలా అవసరమని మహిళలు మగవారితో సమానంగా అన్ని పనులు చేస్తున్నారని రైళ్ళు నడపడంతో పాటు అంతరిక్షాన్ని సైతం తాకుతున్నారని. మహిళలకు చట్టాలపైన అవగాహన ఉండాలన్నారు. ధైర్య సాహసాలతో ఎలాంటి కఠిన పరిస్థితులనైన ఎదుర్కోవాలని అన్నారు. అనంతరం పెయింటింగ్, వ్యాసరచన పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన వారికి షీల్డ్ మరియు సర్టిఫికేట్ అందచేసారు. ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న(పోలీస్ వెంకన్న) సుదర్శన్, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్, కోశాధికారి అవులూరి సౌమ్య, వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లేపు అఖిల, టి.జి.వై.ఏ సభ్యులు నెమలికొండ వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవిద్దాం...

- ముద్దుల పల్లి ఏఎంసీ చైర్మన్ హరనాథ్ బాబు
- మిర్చి పంటపై రైతు బంధు పొందిన రైతులకు చెక్కులు పంపిణీ



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

అమ్మను పూజిద్దాం... భార్యను ప్రేమిద్దాం... చెల్లిని దీవిద్దాం... మొత్తంగా మహిళలను గౌరవిద్దాం... అని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అన్నారు. శనివారం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఓ కోల్డ్ స్టోరేజ్ లో రైతుబంధు కింద మిర్చి పంట పై రుణాలు పొందిన రైతులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం తో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ బాబు మాట్లాడుతూ... రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అమలు చేస్తుందని అన్నారు. రైతులు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి పరిధిలో కోల్డ్ స్టోరేజ్ లో రైతులు నిల్వ ఉంచిన మిర్చి బస్తాలపై రైతు బంధు పథకం కింద 180 రోజుల వరకు వడ్డీ లేని రుణాలను చైర్మన్ భైరు హరినాథ్ బాబు, పాలక వర్గ సభ్యుల తో కలిసి రుణం పొందిన రైతులకు చెక్కులు పంపిణీ చేసి వారిని అభినందించారు. అలాగే శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చైర్మన్ బైరు హరినాథ్ బాబు, పాలక వర్గ సభ్యులు రుణం పొందిన మహిళా రైతులను పాలక వర్గ మహిళా సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు ముత్యం క్రిష్ణా రావు, వంగూరి రవి, ఉప్పుగండ్ల ప్రసాద్ గారు, కన్నెటి జ్యోతి, కర్లపూడి భద్రకాళి, నల్లమల ప్రతాప్ గారు, ధరావతు బాబు గారు సమస్త మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## హలో పద్మశాలి ఛలో హైద్రాబాద్

- పద్మశాలి మహాసభలు విజయవంతం చేయండి
- తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జౌళి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీమతి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లు హాజరవుతారని కావున పద్మశాలి కుల బాంధవులందరూ ఈ మహాసభలు కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో పాల్గొని పద్మశాలిల ఐక్యత, సత్తా చాటాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలకమర్రి శ్రీనివాస్ బాబు , పెండెం జనార్ధన్ , బండారు శీను , రచ్చ శ్రీను,పులిపాటి సంపత్, తాటి శీను, చందా వీరభద్రం పాల్గొన్నారు.

## చిన్నారికి ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు వీ.ప్రకాష్,రౌతు కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులతో కలిసి గానవ్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై తమ ఆశీస్సులు అందజేశారు. గచ్చిబౌలి వాస్తవ్యులు ధర్మగారి వైష్ణవిరెడ్డి-అరవింద్ సాయిరెడ్డి దంపతుల కుమారుడు గానవ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నార్సింగి ది అడ్రస్ కన్వెన్షన్ హాలులో శనివారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర,వీ.ప్రకాష్,రౌతు కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్, జెన్నాయికోడే చంద్రశేఖర్ తదితరులు అక్షింతలు వేసి గానవ్ రెడ్డిని దీవించారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చేతన ఫౌండేషన్ చేయూత..



**చింతకాని, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా, చింతకాని మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడలో 10వ తరగతి విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం హాజరై విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ సభ్యులు, చంద్రకానీ నవీన్, షేక్ రషీద్ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

## సామినేని నాగమణికి బీఆర్ఎస్ నేతల నివాళులు





**ముదిగొండ, కెరటం న్యూస్**

ముదిగొండ మండలం మాజీ ఎంపిపి సతీమణి సామినేని నాగమణి ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి బీఆర్ఎస్ నేతలు నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఈ సందర్భంగా మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ ను మరియు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మా రెడ్డి, నాయకులు మొండితొక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, పోట్ల ప్రసాద్, బంక మల్లయ్య, ముత్యాల వెంకటప్పారావు, గడ్డం వెంకట్, పచ్చా సీతారామయ్య, మీగడ శ్రీనివాస్, ఇటికల శ్రీనివాస్, నాగార్జున, శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో స్త్రీలదే కీలక పాత్ర - గుండాల కవిత



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

స్త్రీ అనేక పాత్రలలో తన వంతుగ సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తున్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల వైస్ చైర్మన్



గుండాల కవిత తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలపరచడంతో ఆర్థికంగా, సామాజికంగా స్థిరమైన దేశాన్ని నిర్మించగలుగుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కవిత జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగి స్తూ శతాబ్దాలుగా అనుభవించిన అణిచివేతను, అసమానత లను గుర్తు చేస్తూ నేడు ఆకాశంలో సగం-అవకాశాలలో సగం అని ఉద్యమించే స్థాయికి ఎదగడానికి పోరాడిన స్త్రీ మూర్తుల ను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడ మిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరా వు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్. డా. జె.రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, మహిళా అధ్యాపకులు యస్. నాగమణి. యన్. సవిత, యస్, సరిత, పి. గ్లోరివిక్టోరియా. పి. హిమబింధు, కె. మీనా, సాహిస్తామీర్జా. విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వంతోనే చిన్నారుల్లో ప్రతిభను గుర్తిస్తాం...









**అయిండ్ల సంతోష్ - కెరటం న్యూస్ ప్రతినిధి**

పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలంటే పోటీ చాలా అవసరమని తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రా (టీయూఐడీసీ)చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి తెలిపారు. ఇండియాన్ బ్రిలియంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు త్యాగరాయ గానసభలో బహుమతుల ప్రధానోత్సవంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. విద్యార్థు లకు చదువు తో పాటు నైతిక విలువలు భోదించాలని ఆయన అన్నారు. సెయింట్ థెరెసా హై స్కూల్ డిస్ట్రిక్ట్ లో నెంబర్ వన్ సెయింట్ థెరెసా హై స్కూల్ అంటే మామూలుగా ఉండదు మరి... అవును స్పోర్ట్స్ ,పదవ తరగతి పరీక్షలు, చెకుముకి, రాష్ట్ర స్థాయిలో జరిగిన టీయూఐడీ కాని, ఇవే కాదు ఇంకెన్నో, మరెన్నో ఇలాంటి అవార్డులు ఇంకెన్నెన్నో ఒక్క సెయింట్ థెరెసా కే సొంతం... చింతకాని మండలం, రామకృష్ణా పురం సెయింట్ థెరెసా హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న నిహారిక డిస్ట్రిక్ట్ ఫస్ట్ రావటం ఈ బహుమతి రావటం విశేషం. ఇందులో భాగంగా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ ను (ఐబిఒ )స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు మరియు సర్టిఫికెట్ అందజేయటం జరిగింది. ఆయనను శాల్వతో ఘనంగా సన్మానించ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ మల్లం రమేష్, సినీ నటులు Shlok రచయిత అశోక్ కుమార్, జర్నీ జనార్దన్, జెన్నీ, ఘర్షణ శ్రీనివాస్, సత్య నగేష్, కావ్య, వెంకటేశ్వర్లు, నాగసాయి, తదితరులు పాల్గొన్నారు.

# గమ్యం చేరేవరకూ విశ్రమించవద్దు..

- డా.కావ్యచంద్ యాలమూడి పిలుపు
- లక్ష్యంతో చదివితే మీదే విజయం...
- త్రివేణిలో ఘనంగా మహిళా దినోత్సవం





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

పట్టుదలతో ఒక లక్ష్యంగా చదివితే విజయం మీ సొంతమనీ.. మీరు అనుకున్న గమ్యం చేరే వరకు అవిశ్రాంతంగా కష్టపడాలని ఖమ్మంలోని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కావ్యచంద్ యాలమూడి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ యలమూడి కావ్య చంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థునులు సినిమాలకు టీవీలకు సోషల్ మీడియాలో వచ్చే అనేక రకాల అంశాల కు ఆకర్షితులవు తున్నారని అలాంటి ఆకర్షణ వల్ల జీవితంలో చాలా నష్టపోవడం జరుగుతు oదని అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సినిమాల్లోనూ లేదా సీరియల్స్ లోను ఇన్ స్టా గ్రామ్, ఫేస్‌బుక్‌లోను వచ్చే అంశాలు ఏవి కూడా నిజాలు కావని అవి నిత్యజీవితంలో ఆచరణకు చాలా దూరంగా ఉంటాయని వాటిపట్ల ఆకర్షితులై విద్యార్థినీ, విద్యార్థులు జీవితాన్ని ఇబ్బందులకు గురి చేసుకోకూడదని సూచించారు. అంతేకాకుండా విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో ఏదైతే ఒక విషయాన్ని నేర్చుకుంటున్నాము ఆ విషయాన్ని మరల మరల కనక మననం చేసుకుంటే అది ఎప్పటికీ గుర్తుంటుందని అలా ప్రతి సబ్జెక్టు మీద మంచి పట్టు సాధించవచ్చని సూచించారు. అంతే కాకుండా విద్యార్థిని విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల యొక్క ఆశలను తీర్చాల్సిన బాధ్యతుందని శ్రమ ఎప్పుడూ విజయాన్ని అందిస్తుందని కాబట్టి లక్ష్యాన్ని సాధించేంతవరకు మనం విశ్రమించకూ డదని అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం కష్టాలను భరించేటువంటి శక్తిని మానసికంగా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసా ద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ సమాజ oలో ఉండే అన్ని అంశాలు పట్ల జాగరుకులై ఉండి వారు వారి విద్య అంశాలను పరిగణన లోకి తీసుకుని అందులో మంచి పట్టు సాధించవ చ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవే ణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్

# క్రీడలతో మానసిక ఉల్లాసం




- ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయని, మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం, కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. సాయిరామ్, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహి ంచిన స్పోర్ట్స్ కార్నీవాల్ -2025కు ఎంపీ రవి చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరా బాద్ యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, విద్యార్థులలో స్నేహభావం, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇంత మంచి కార్నీవాల్ ఏర్పాటు చేసిన యాజమాన్యం అభినందనీయ మన్నారు. తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు పెట్టింది పేరని, గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు.మన తెలంగాణకు చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్, సిరాజుద్దీన్ క్రికెట్,నిఖత్ జరీన్ బాక్సిం గ్, భద్రాచలం అమ్మాయి త్రిష,వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటు న్నారని ఎంపీ వద్దిరాజు వివరించా రు. వీరితో పాటు ప్రజ్ఞానంద, గుఖేష్, సానియా మీర్జా, గోపీచంద్, జ్వాల తదితర ప్రముఖ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని బాలబాలికలకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేశారు.జీవితంలో ఉన్నతంగా స్థిరపడినా కూడా తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని, మూలాలను మర్చిపోకుండా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు పలికారు. కార్నీ వాల్‌కు హాజరయ్యేందుకు స్టేడియంకు చేరుకున్న ఎంపీ రవిచంద్రకు విద్యార్థినీ విద్యార్థులు కవాతు చేస్తూ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.తమ ఆటపాటలతో అందరిని అలరించారు. క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఎంపీ రవిచంద్ర బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య, డిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు, మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య కార్నీవాల్ ఘనంగా జరిగింది.